1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 262 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 262 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 27 August 2025 PAGES : 8 PRICE : 3/-

పాఠకులకు, ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
**షణ్ముఖ వెలుగు**
**వినాయకచవితి శుభాకాంక్షలు...**
వినాయకచవితి సందర్భంగా
నేడు మా కార్యాలయానికి సెలవు...
గురువారం పత్రిక వెలువడదు..పునర్దర్శనం
శుక్రవారం గమనించగలరు..

# బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ప్రజలను నియంత్రించకూడదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)

రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు.

సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశం పైనా చర్చించారు.

"మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి -మిగతా 2లో

## సభలో చర్చలతోనే సమస్యలకు పరిష్కారం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)

'కేవలం రాజ్యాంగ ముసాయిదాపై చర్చించడానికే రాజ్యాంగ నిర్మాణ సభ మూడేళ్లలో 165 రోజులు సమావేశమైంది. అంటే ఒకే అంశంపై సగటున ఏటా 50 రోజుల పాటు చర్చ జరిగింది. నేడు చర్చించాల్సిన అంశాలు వేలల్లో ఉన్నా, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ సమావేశాలు ఏటా 20 రోజుల కంటే తక్కువే జరుగుతున్నాయి. ఇది ఆరోగ్యకర -మిగతా 2లో

## 'ఒత్తిడి పెరగొచ్చు.. అన్నింటినీ భరిస్తాం'..

### సుంకాల డెడ్‌లైన్ వేళ ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 26)

భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాల అమలు గడువు సమీపిస్తున్న తరుణంలో.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులు, పశుపోషకులు, చిన్న తరహా పరిశ్రమల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఈ విషయంలో తమపై ఒత్తిడి పెరగొచ్చని.. కానీ దానిని భరిస్తామని స్పష్టం చేశారు. గుజరాత్ పర్యటనలో భాగంగా అహ్మదాబాద్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు.

"దశాబ్దాల తరబడి దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ.. దిగుమతుల విషయంలో అవకతవకలకు పాల్పడేందుకుగానూ భారత్‌ను ఇతర దేశాలపై ఆధారపడేలా చేసింది. అయితే.. బలానికి, రక్షణకు ప్రతీక అయిన సుదర్శన చక్రధారి మోహన్ (శ్రీకృష్ణుడు), తన రాట్నంతో స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన చరఖాధారి మోహన్ (గాంధీ) మార్గంలో పయనించడం ద్వారా భారత్ సాధికారత సాధించింది. దేశ సైనిక శౌర్యపరాక్రమాలను 'ఆపరేషన్ సిందూర్' చాటిచెప్పింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు..!**

భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలుత 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అనంతరం అదనంగా -మిగతా 2లో

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు: షర్మిల



4

దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు ఆరోపణలు
కూటమి సర్కారుపై షర్మిల విమర్శలు
రీ-వెరిఫికేషన్ పేరుతో అర్హులను వేధిస్తున్నారని ఆరోపణ
బోగస్ పెన్షన్ల ఏరివేతను స్వాగతిస్తున్నామన్న షర్మిల
అనర్హుల జాబితాను మరోసారి పరిశీలించాలని ప్రభుత్వానికి డిమాండ్

## ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు: మంత్రి కొల్లు రవీంద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)

డీఎస్సీ విజయవంతంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుతోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొల్లు స్పష్టంచేశారు.

"ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కూటమి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి యువతకు అండగా నిలిచింది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. నమ్మి ఓట్లు వేసిన యువతకు కూటమి ప్రభుత్వం -మిగతా 2లో

## గాంధీ కుటుంబమే నాకు దైవం: ఆర్ఎస్ఎస్ గీతం వివాదంపై డీకే శివకుమార్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 26)

కర్ణాటకలో ఒకవైపు 'సీఎం మార్పు' అంశంపై ఊహాగానాలు వినిపిస్తుండగా.. మరోపక్క ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించటం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే . దాంతో కాంగ్రెస్ నేతలంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వ్యవహారంపై తాజాగా డీకే స్పందించారు.

"భాజపాను విమర్శించేందుకే నేను ఆ పాట పాడాను. కానీ కొందరు దీనిద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే.. అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదు" అని డీకే వెల్లడించారు. అలాగే గాంధీ కుటుంబం , కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. "నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని" అని స్పష్టం చేశారు.

ఇటీవల చిన్నస్వామి క్రీడా మైదానంలో తొక్కిసలాట అంశంపై బదులిస్తున్న సందర్భంగా డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించటం సభను కాసేపు ఆలోచనలో పడేసింది. తనపై విపక్ష సభ్యులు చేస్తున్న ఆరోపణలు సహేతుకంగా లేవని, భాజపా పాలిత రాష్ట్రాల్లో సంభవించిన తొక్కిసలాట ఘటన వివరాలు తన వద్ద ఉన్నాయన్నారు. ఈ సందర్భంగానే 'నమస్తే సదా వత్సలే మాతృభూమే' అంటూ -మిగతా 2లో

# పీఎం, సీఎంలు జైళ్ల నుంచి పాలిస్తారా?



విలువల స్థాయి పెంపునకే రాజ్యాంగ సవరణ బిల్లు
భిన్న కారణాలతో జైలుకెళ్లిన నేతలంతా రాజీనామాలు చేశారు
నిస్సిగ్గుగా అక్కడి నుంచే పాలించే సంస్కృతి రెండేళ్లుగా మొదలైంది
సొహ్రాబుద్దీన్ కేసులు కొట్టివేసే వరకు నేను ఏ పదవీ తీసుకోలేదు
ఏఎన్ఐ ఇంటర్వ్యూలో అమిత్‌షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 26)

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు జైళ్ల నుంచి ప్రభుత్వాలను నడపవచ్చా? కారాగారాలను కార్యాలయాలుగా మార్చుకొని పీఎం, సీఎం పరిపాలించడం ప్రజాస్వామ్యానికి శోభనిస్తుందా అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. నేతలు జైల్లోఉంటే ఫైళ్లు పట్టుకుని వాటిపై ఆదేశాల కోసం క్యాబినెట్ కార్యదర్శి, ముఖ్యకార్యదర్శులు, డీజీపీలు జైళ్లకు తిరగాలా? ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని ప్రపంచం గౌరవిస్తుందా? అని నిలదీశారు. ప్రజా జీవితంలో ఇంతటి సిగ్గుమాలిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరన్నారు. జైలుకెళ్లిన ఎంతోమంది నేతలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేశారని, అక్కడినుంచే పరిపాలించే కొత్త సంప్రదాయం అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు మంత్రుల నుంచి మొదలైందని విమర్శించారు. వీటిని అరికట్టడానికే.. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయినవారి పదవులు వెంటనే పోయేలా బిల్లు తెచ్చామని చెప్పారు. సోమవారం ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. -మిగతా 2లో

## నేటి నుంచే అదనపు సుంకాలు.. భారత్‌కు నోటీసులిచ్చిన అమెరికా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 26)

రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాలు మరికొన్ని గంటల్లో అమల్లోకి రానున్నాయి. దీనిపై అమెరికా తాజాగా న్యూదిల్లీకి అధికారికంగా నోటీసులు పంపించింది. అగ్రరాజ్య కాలమానం ప్రకారం ఆగస్టు 27వ తేదీ ప్రారంభమయ్యే అర్ధరాత్రి 12.01 గంటల నుంచి (అంటే భారత కాలమానం ప్రకారం ఆగస్టు 27 ఉదయం 10 గంటల ప్రాంతంలో) ఈ అదనపు సుంకాలు అమల్లోకి వస్తాయని స్పష్టంచేసింది. ఆ సమయం తర్వాత నుంచి అమెరికాలోకి ప్రవేశించే భారత ఉత్పత్తులకు ఈ టారిఫ్‌లు వర్తిస్తాయని వెల్లడించింది. ఈమేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ తమ నోటీసుల్లో పేర్కొంది.

భారత్‌లో గతంలో అమెరికా 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అవి ఆగస్టు 7 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే, రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో మరో 25శాతం అదనపు టారిఫ్‌లను విధిస్తున్నట్లు ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో న్యూదిల్లీపై మొత్తం సుంకాలు 50శాతానికి పెరిగాయి. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. భారత్ నుంచి ఎగుమతయ్యే అతికొద్ది వస్తువులకే ఈ అధిక సుంకాల నుంచి మినహాయింపు ఉంది. ఈ అదనపు సుంకాలపై ఇప్పటికే భారత్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది అనుచితం, -మిగతా 2లో

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక
ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేసిన సీడీఎస్
శాంతిని కోరుకోవడాన్ని బలహీనతగా చూడొద్దని పరోక్ష హెచ్చరిక
శక్తి లేని శాంతి కేవలం ఒక ఊహ మాత్రమేనని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 26)

"ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, అది ఇప్పటికీ కొనసాగుతోంది" అని త్రివిధ దళాధిపతి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీ వార్ కాలేజీలో మంగళవారం ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. -మిగతా 2లో

## బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ప్రజలను నియంత్రించకూడదు

దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలి” అని చంద్రబాబు అన్నారు.

## ‘ఒత్తిడి పెరగొచ్చు.. అన్నింటినీ భరిస్తాం’..

మరో 25 శాతం ప్రకటించారు. ఇవి ఈనెల 27నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇటీవల తెలిపారు. అదనపు సుంకాలు అనుచితం, అన్యాయమని భారత్ ఇప్పటికే ఖండించింది. దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

## సభలో చర్చలతోనే సమస్యలకు పరిష్కారం

ధోరణి కాదు. కనీసం 60 రోజులైనా శాసనసభను సమావేశ పరిచేలా స్పీకర్లంతా వారి ప్రభుత్వాలను ఒప్పించాలి’ అని ఏపీ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. రెండు రోజుల పాటు దిల్లీలో జరిగిన అఖిల భారత స్పీకర్ల సదస్సులో ఆయన తన ప్రసంగ పాఠాన్ని ఉంచారు. ‘చట్టసభలు ఎక్కువ రోజులు పని చేస్తేనే ప్రజాసమస్యలపై విస్తృత చర్చ జరిగి, పరిష్కారాలు లభిస్తాయి. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ ప్రెసిడెంట్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్ వల్లే రాజ్యాంగంలో ఆర్టికల్ 98, 187 వచ్చాయి. తద్వారా శాసన వ్యవస్థకు స్వతంత్ర సచివాలయాలు ఏర్పడ్డాయి. ఇప్పటికీ చాలా రాష్ట్రాల శాసనసభలకు ఆర్థిక, క్రియాత్మక స్వయం ప్రతిపత్తి లేదు. దీన్ని పరిష్కరించాలి’ అని పేర్కొన్నారు. ‘చట్టసభల్లో చర్చలకు ఉన్న శక్తిని విఠల్‌భాయ్ పటేల్ అర్థం చేసుకున్నారు. కానీ, నేడు అర్థవంతమైన చర్చలను వెనక్కినెట్టి, అరుపులు, నినాదాల వల్లే ఎక్కువ లాభం ఉంటుందని భావించే పరిస్థితి వచ్చింది” అని ఆవేదన వ్యక్తంచేశారు.

ఎమ్మెల్యేలు సభకు రాకపోవడం సరికాదు: రఘురామకృష్ణరాజు

శాసనసభ్యులు సభకు రాకపోవడం సరికాదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు విలేకర్లతో పేర్కొన్నారు. సభ్యులంతా సభకొచ్చి ప్రజలు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. స్పీకర్ల సదస్సులో శాసనసభల సమావేశాల పనిదినాల పెంపుపై చర్చ జరిగిందని, వచ్చేనెల 11, 12, 13 తేదీల్లో బెంగళూరులో జరిగే సదస్సులో దీనిపై ఓ ప్రతిపాదన చేయనున్నట్లు చెప్పారు. శాసనసభ సమావేశాలు ఏటా పెద్ద రాష్ట్రాల్లో 60 రోజులు, చిన్న రాష్ట్రాల్లో 40 రోజులపాటు జరిగేలా చట్టసవరణ చేయాల్సిన అవసరంపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ‘ఏపీ అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్ 18 నుంచి పది రోజుల పాటు జరిగే అవకాశముంది. ఇన్నాళ్లూ రాని సభ్యులు కూడా ఆ సమావేశాలకు రావాలి. ప్రజలకు ప్రాతినిధ్యం వహించాల్సిన సభ్యులు.. శాసనసభకు రాకపోతే వారిని ప్రజలు చట్టసభల సభ్యుల్లాగా చూడరన్న నిజం గ్రహించాలి. గైర్హాజరైన వారి సభ్యత్వాన్ని రద్దు చేయడానికి ప్రత్యేకంగా బిల్లు అక్కర్లేదు. వరుసగా 60 రోజులపాటు సమావేశాలకు గైర్హాజరైన వారి సభ్యత్వం ఆటోమేటిక్‌గా రద్దవుతుందని రాజ్యాంగం చెబుతోంద’ని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 26)

దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగుల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వంలేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ, “బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటి సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ-వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన

## మొదటిపేజీ తరువాయి

వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు” అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. “వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది” అని ఆమె హితవు పలికారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు. అర్హులుగా తేలిన వారి పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె డిమాండ్ చేశారు.

## ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు: మంత్రి కొల్లు రవీంద్ర

ఎల్లప్పుడు అండగా ఉంటుంది. అత్యుత్తమ విద్యా ప్రమాణాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో స్కూళ్లలో హాజరు శాతం పెరుగుతోంది. డీఎస్సీ విజయవంతం చేసినందుకు డీఎస్సీ అభ్యర్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా” అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## పీఎం, సీఎంలు జైళ్ల నుంచి పాలిస్తారా?

ఒక వ్యక్తి జైలుకెళ్తే ప్రభుత్వాలేమీ కూలవు

ఏదైనా బిల్లును పార్లమెంటు ముందుకు తెచ్చేటప్పుడు ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాలి? అలా ప్రయత్నించడం మంచిదా? అది ప్రజాస్వామ్యమా? పార్లమెంటు ఉన్నది గొడవల కోసమా? దేశంలో ఎన్డీయే ముఖ్యమంత్రుల సంఖ్య ఎక్కువ. అందువల్ల ఈ బిల్లు విపక్షాల ముఖ్యమంత్రుల కోసమేననే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎన్డీయే ముఖ్యమంత్రులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుకావన్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే. మంత్రులు, ముఖ్యమంత్రులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదుచేస్తే హైకోర్టులు, సుప్రీంకోర్టు చూస్తూ కూర్చోవు. బెయిల్ రాకపోతేనే పదవి వదులుకోవాల్సి వస్తుంది. కేసు కారణంగా ముఖ్యమంత్రి తన పదవి కోల్పోయినా వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి సభలో మెజార్టీ ఉంటుంది కాబట్టి ప్రభుత్వం కొనసాగుతుంది. ఒకవ్యక్తి జైలుకెళ్లినంతమాత్రాన ప్రభుత్వాలేమీ కూలవు. అయిదేళ్లకు మించి శిక్షపడటానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవి నుంచి దిగాల్సి వస్తుంది తప్పితే చిన్నచిన్న ఆరోపణలతో కాదు.

ప్రజాప్రతినిధికి ఏదైనా కేసులో రెండేళ్లకు మించి శిక్షపడితే వారి పదవి దానంతట అదే రద్దవుతుంది. ఉన్నత న్యాయస్థానాల్లో ఉపశమనం లభిస్తే సభ్యత్వ పునరుద్ధరణ జరుగుతుంది. ఆప్ చెప్పే అబద్ధాలు నమ్మొద్దు. ఎంతోమంది మంత్రులు, ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాతే జైలుకుపోయారు. రాజీనామా చేయకుండా పదవుల్లో కొనసాగే పోకడ ఇప్పుడే ప్రారంభమైంది. దిల్లీ ముఖ్యమంత్రి, మంత్రులు, తమిళనాడు మంత్రులు ఈ కొత్త సంస్కృతికి నాంది పలికారు.

అవినీతిపరుల్ని కౌగిలించుకుంటున్న రాహుల్

కేంద్రంలో యూపీయే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న లాలూప్రసాద్‌యాదవ్‌కు శిక్ష పడినప్పుడు ఆయన సభ్యత్వం కోల్పోకుండా చేయడానికి నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆర్డినెన్సు తెచ్చింది. రాహుల్‌గాంధీ విలేకర్ల సమావేశంలో దానిని చింపేశారు. కాంగ్రెస్ ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాన్నే నాడు నైతికత ఆధారంగా ఎగతాళి చేశారు. అదే రాహుల్‌గాంధీ ఇప్పుడు బిహార్ ఎన్నికల్లో గెలవడానికి.. అవినీతి కేసుల్లో శిక్షపడినవారిని కౌగిలించుకుంటున్నారు. ఆర్డినెన్సును చింపేయడం వెనుక ఔచిత్యమేమిటో చెప్పగలరా? మూడుసార్లు ఓడిపోవడంతో నైతికత పోయిందా? కేసుల నుంచి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి ఉన్న రక్షణ పరిధిలోకి ప్రధానమంత్రిని కూడా చేరుస్తూ ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణ చేపట్టారు. మోదీ మాత్రం ప్రధానమంత్రి పదవిలో ఉన్నవారు జైలుకెళ్లినా పదవి కోల్పోవాల్సిందేనన్న దృఢచిత్తంతో ఈ బిల్లు పరిధిలోకి పీఎంనీ చేర్చారు.

బెయిల్ ఆలస్యం కాదు

కొత్త చట్టం వచ్చాక నేతల బెయిళ్లలో జాప్యం జరగదు. ప్రజాప్రతినిధిని పదవి నుంచి తొలగించే నిబంధన ఉన్నందున కోర్టులు వెంటనే జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. ఇదివరకే ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన వెంటనే రాజీనామా చేయాల్సి వచ్చేది. బయటికొచ్చిన తర్వాత ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో చివరకు నైతికత ఆధారంగా రాజీనామాచేసి ఆతిశీని ముఖ్యమంత్రిని చేయాల్సి వచ్చింది. ఇప్పుడు మేం దానికి బదులుగా చట్టం తీసుకొస్తున్నాం. జైల్లో ఉండి ఎవ్వరూ ప్రభుత్వాన్ని నడపకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఆడ్వాణీ, యడ్యూరప్ప, జార్జి ఫెర్నాండెజ్‌లాంటివాళ్లు నైతికత ఆధారంగా రాజీనామాలు చేశారు. వీరెవ్వరూ జైలునుంచి పరిపాలించలేదు.

బెయిల్ పిటిషన్లు కోర్టుల్లో సుదీర్ఘకాలం సాగవు. నా కేసు (సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్) తప్పితే ఇతర ఏ బెయిల్ కేసూ సుప్రీంకోర్టులో అయిదు రోజులకు మించి సాగలేదు. బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించొచ్చు. జైల్లో ఉన్నప్పుడు మాత్రమే అక్కడినుంచి పాలన కొనసాగించడానికి వీల్లేదన్నదే బిల్లు ప్రధానోద్దేశం. 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పదవి పొందొచ్చు. అభద్రతకు గురికావాల్సిన అవసరంలేదు. ప్రాథమిక విచారణ, ఎఫ్ఐఆర్ నమోదు, సమన్ల జారీ, విచారణలాంటి ఏ దశలోనైనా కోర్టుల నుంచి స్టే తెచ్చుకోవచ్చు. అరెస్టయిన వెంటనే బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను

న్యాయమూర్తి జస్టిస్ అఫ్తాబ్ ఆలం మా ఇంటికి ఎప్పుడూ రాలేదు. ఆ అవసరమూ రాలేదు. ఆదివారం కోర్టును ప్రత్యేకంగా సమావేశపరిచి నా బెయిల్ దరఖాస్తు విచారించారు. నాడు నేను గుజరాత్ హోంమంత్రిగా ఉన్నాను కాబట్టి సాక్షులను ప్రభావితం చేయొచ్చని దర్యాప్తుసంస్థ అనుమానం వ్యక్తంచేయడంతో బెయిల్‌పై కోర్టు నిర్ణయం తీసుకునేవరకూ నేను రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను. దేశచరిత్రలో ఎన్నడూ ఎవరి బెయిల్‌పైనా రెండేళ్లు విచారణ జరిగిన దాఖలా లేదు. జస్టిస్ ఆలం దయవల్ల నా బెయిల్ దరఖాస్తు రెండేళ్లు నడిచింది. తాజా బిల్లు ఆమోదం పొందుతుందని నమ్మకం ఉంది. జేపీసీ అధ్యక్షుడి ఎంపిక తర్వాత నివేదిక రావడానికి ఎంత సమయం పడుతుందన్నది తెలుస్తుంది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో దీన్ని తీసుకొస్తాం.

## గాంధీ కుటుంబమే నాకు దైవం: ఆర్‌ఎస్‌ఎస్ గీతం వివాదంపై డీకే శివకుమార్

ఆ సంస్థ ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా భాజపా సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతిచ్చారు. సభ రికార్డుల నుంచి ఈ గీతాన్ని తొలగించరాదంటూ వారు నినదించారు. డీకే శివకుమార్ ఇలా వ్యవహరించడం ఇదే తొలిసారి కాదు . గతంలో అమిత్ షాతో కలిసి సమావేశంలో పాల్గొనడం, కుంభమేళాలో పుణ్య స్నానం, ఇటీవల ప్రధాని మోదీతో దిల్లీలో భేటీ, యడియూరప్పతో తరచూ మంతనాలు, తాజాగా ఆర్‌ఎస్‌ఎస్ గీతం పాడటం అధిష్ఠానానికి ప్రత్యేకంగా సంకేతాలు పంపడం కిందికే వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకత్వ మార్పు అంశం తెరపైకి వచ్చినప్పుడు, తనపై పార్టీలో వ్యతిరేకత పెరిగినప్పుడు భాజపాతో సఖ్యతగా ఉన్నట్లు సందేశాలు పంపుతుంటారు. తనకు భాజపా నుంచి మంచి అవకాశాలున్నాయన్నట్లు తమ పార్టీకి తెలియజేయటమే లక్ష్యమని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, “భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్ళం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు” అని అన్నారు. గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. “రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనా వేసేవారు. కానీ ఇప్పుడు, ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి” అని ఆయన తెలిపారు. ‘వికసిత భారత్’ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం ‘సశస్త్ర’, ‘సురక్షిత్’, ‘ఆత్మనిర్భర్’గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ ‘రణ్ సంవాద్’ సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించనున్నారు.

## నేటి నుంచే అదనపు సుంకాలు.. భారత్‌కు నోటీసులిచ్చిన అమెరికా

అన్యాయం, అహేతుకం’ అని స్పష్టంచేసింది. ఈ విషయంలో దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మరోవైపు, సోమవారం ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించారు. రైతులు, పశుపోషకులు, చిన్నతరహా పరిశ్రమల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఈవిషయంలో తమపై ఒత్తిడి పెరగొచ్చని.. కానీ దానిని భరిస్తామని స్పష్టంచేశారు.

## శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని ఆలయ అభివృద్ధి పై సమావేశం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 26)



శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం యొక్క చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఎరిక్షన్ బాబు ఆలయ సందర్శన చేసి కాటమరాజు ముందే ఆలయం వద్ద సుమారు పది లక్షల రూపాయలతో 30 స్తంభాల తో విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడమే కాక, సుమారు 18 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేని విషయాన్ని కూడా ఇన్చార్జి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి రికమండేషన్ లెటర్ ఇచ్చినారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ , సభ్యులు ఒంగోలు పార్లమెంటు సభ్యుల వారిని వ్యక్తిగతంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించి ఆలయం వద్ద ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతోపాటు ప్రతి గురువారం ఆదివారం రోజుల్లో సుమారు 500 మంది భక్తులు ఆలయ సందర్శన చేసుకుంటున్న విషయాన్ని చెప్పి, తిరుణాల సందర్భంగా సుమారుగా 1,50,000 మంది భక్తులు ఆలయానికి విచ్చేయుచున్న విషయాన్ని కూడా తెలిపారు. వస్తున్న భక్తులకు తాగునీటికి తీవ్ర అసౌకర్యం ఉన్న విషయాన్ని ఎంపి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు తక్షణమే స్పందించి ఆరు లక్షల రూపాయలు కేటాయిస్తూ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయడం కోసం కేంద్ర గ్రామీణ , టెలికం శాఖ మంత్రి గుంటూరు పార్లమెంట్లు సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్‌కి లేఖను రాయడం జరిగింది. అటు పిమట జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ గారి సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు రాజ్యసభ సభ్యులుగా ఉన్నటువంటి ప్రముఖ పారిశ్రామికవేత్త యాదవ ఉన్నతి కోసం తన వంతు సహకారాన్ని అనునిత్యం అందిస్తున్నటువంటి బీద మస్తాన్ రావు యాదవ్‌ని కూడా కలిసి ఆలయం వద్ద ఏర్పాటు చేయవలసినటువంటి ఇంటర్నెట్ సౌకర్యం గురించి, సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయవలసినటువంటి పరిస్థితుల గురించి వివరించడం జరిగింది. అందుకు స్పందించినటువంటి బీదా మస్తాన్ రావు యాదవ్ ఎంపీ రాజ్యసభ తాను వీలు చూసుకుని ఆలయం సందర్శనకు వస్తానని అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని తనవంతుగా చేయగలిగినంత సహకారం ఆలయానికి అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్రమంత్రి టెలికాం శాఖ పెమ్మసాని చంద్రశేఖర్ తో మాట్లాడి త్వరితగతిన ఇంటర్నెట్ సదుపాయం కోసం ప్రయత్నం చేపిస్తానని తెలియజేశారు. 24వ తేదీ ఆగస్టు నెలలో ఆలయ పరిసరాలు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అటువంటి సంకల్పంతో కమిటీలో గతంలో తీసుకున్నటువంటి నిర్ణయానికి అనుకూలంగా విజయవాడ నుంచి సీసీ కెమెరాల డిస్ట్రిబ్యూటర్ను పిలిపించి ఆలయ సందర్శనకు వెళ్లినటువంటి ఆలయ కమిటీ చైర్మన్ ప్రధాన కార్యదర్శి మరికొందరు సభ్యులు వారికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినటువంటి ప్రాంతాలన్నీ చూపించి ఎస్టిమేషన్ అడగడం జరిగింది. త్వరలో సోలార్ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే అంశం మీద ఎస్టిమేషన్ వచ్చిన తర్వాత చేయవలసిన పనుల గురించి సమావేశంలో చర్చించారు. అదే విధంగా అర్ధవీడు మండలం మాగుటూరు తండా వరకు ఉన్నటువంటి ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ ను శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయం వరకు తీసుకొని వచ్చుటకు సంబంధిత అధికారులతో మాట్లాడేందుకు ఆ సదుపాయం లేని పరిస్థితులు ఉంటే దేవస్థాన కమిటీ తరఫున ఆ కేబుల్ ను ఆ సౌకర్యాన్ని మొత్తాన్ని ఏర్పాటు చేయుటకు ఆర్థిక భారాన్ని తామే మోయవలసి ఉంటుంది అన్న విషయాన్ని కూడా నేటి సమావేశంలో చర్చించడం అయినది. త్వరలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్ర స్థాయి యాదవ సంఘాల ప్రముఖులను కలుపుకొని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు గారి సహకారంతో కేంద్ర మంత్రి సంబంధిత అంశాల మీద అభ్యర్థిస్తామని కూడా ఈ సమావేశంలో తీర్మానించడం అయినది. నేటి ఈ ఆలయ కమిటీ కార్యవర్గ సమావేశంలో కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్,ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, కమిటీ సభ్యులు బొరిగోర్ల గాలయ్య యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవ్,నక్క శ్రీనివాస్ యాదవ్, రాగాల ఈశ్వర్ యాదవ్, గొర్ల రామయ్య యాదవ్ చింతలపూడి పెద్దిరాజు యాదవ్ కుర్ర శివ యాదవ్, కుర్ర ఏడుకొండలు యాదవ్ పాల్గొన్నారు.

## బాలికలను శిశు గృహాలకు తరలించిన అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

తండ్రి నిర్లక్ష్యానికి గురైన ఐదు రోజుల పాపని అమ్మాలని చూసిన బాలికను నిన్నటి రోజు జిల్లా బాలల సంరక్షణ అధికారి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ సాగర్ నిన్నటి రోజున రక్షించి నిన్న తాత్కాలిక రక్షణ కోసం సఖి వన్ స్టాప్ సెంటర్లో చేర్పించడం జరిగినది . ఈరోజు ఐదు రోజులు బాలికను మరో ఆరు సంవత్సరాల బాలికను సఖి వన్ స్టాప్ సెంటర్ నుండి జిల్లా బాలల సంరక్షణ అధికారి ఈ దినేష్ కుమార్ ఇద్దరు బాలికలను తన రక్షణ లోకి తీసుకుని జరిగిన పూర్తి బాలిక విక్రయము బాలికల యొక్క దయనీయ పరిస్థితి మొత్తం జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారీయా వైఎస్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి దృష్టికి తీసుకుని వెళ్ళగా బాలిక అక్రమ విక్రయను అడ్డుకున్న కలుపు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ను జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ అభినందిస్తూ ఇద్దరు బాలికలను జువనెల్ జస్టిస్ యాక్ట్ 2015ప్రకారం ప్రకాశం జిల్లాజిల్లా బాలల సంక్షేమ కమిటీ ప్రవేశపెట్టి ఆ ఇరువురు బాలికలను ఈరోజు ఒంగోలు రామనగర్ లోని శిశు గృహ చేర్పించడం జరిగింది. మానసిక స్థితి సరిగా లేని తల్లిని స్వధార్ హోమ్ లో చేర్పించడం జరుగుతుంది. సఖి కార్యాలయం సిబ్బంది నుండి బాలికను అప్పగించే జిల్లా బాలల సంరక్షణ అధికారిపై దినేష్ కుమార్ కు కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బివి సాగర్ అనిత సామ్యూల్, సఖి కార్యంలో తాత్కాలిక రక్షణ పొందుతున్న జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ శ్రీవాణి సఖి కార్యాలము సందర్శించి వారి ఆరోగ్య స్థితిగతులు రక్తపరీక్షలు చేయించడం జరిగినది. ఎప్పటికప్పుడు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రజా సమస్యల పై ఉద్యమాలు మరింతగా ఉధృతం

**రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాల్సిందే**
**బ్లాక్ మార్కెట్లో ఎరువులు - చోద్యం చూస్తున్న డబుల్ ఇంజన్ సర్కారు**
**జాతీయ మహాసభల అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ కమిటీ,**
**నూతన సహాయ కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శి ని ఎన్నుకోవడం జరుగుతుంది**
**రాష్ట్ర మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**
**రాష్ట్ర మహాసభలు ఆమోదించిన 62 తీర్మానాలు విడుదల**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

రానున్న కాలంలో పేదల పక్షాన మరిన్ని ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతమైన సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో మంగళవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై 62 తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ 22 తీర్మానాలను రాష్ట్ర మహాసభల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఆయా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని పేర్కొన్నారు. 32 మంది బలిదానంతో తెలుగు ప్రజల సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మహాసభలలో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పేదల పక్షాన నిలిచి సిపిఐ ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు స్మార్ట్ మీటర్ల పై పలు విమర్శలు చేశారని, దీనివల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని విమర్శలు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం చేసుకున్న సోలార్ అగ్రిమెంట్ కారణంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్రంలోని పేదలపై రూ. ఒక లక్ష పదివేల కోట్లు భారం పడుతుందని పడుతుందని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు అదే అగ్రిమెంట్ను అనుసరిస్తూ పేదలపై విద్యుత్ భాగాలు మోపుతున్నారన్నారు. వీటి వ్యతిరేకంగా ఈనెల 28వ తేదీన కలిసిపోచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ప్రజా ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. సుపరిపాలన, డబుల్ ఇంజన్ సర్కార్ అని పేర్కొంటున్న కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో ఎరువులను సక్రమంగా అందించడంలో విఫలం అయ్యారని ఈ సందర్భంగా విమర్శించారు. ఒకవైపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు 31 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని, ప్రస్తుతం రాష్ట్రంలో 21 లక్షల 34,3ల ఎరువులు ఉన్నాయని, మిగిలిన వాటిని కోసం కూడా ఇండెంట్ పెట్టామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎరువులు ఎంత సమృద్ధిగా ఉంటే నేడు బ్లాక్ మార్కెట్లో 250 రూపాయల బస్తా యూరియా రూ. 500 ఎందుకు పలుకుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు వేకువజామునే వచ్చి లైన్లో నిలబడుతున్న కనీసం బ్లాక్ మార్కెట్లో కూడా ఎరువులు దొరకట్లేదు అని ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా స్మార్ట్ ప్రభుత్వం అని ప్రశ్నించారు. డబ్బులు ఇంజన్ సర్కార్ లో కేంద్రం నుండి కనీసం ఎరువులు కూడా తెప్పించుకోలేరా అని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున యుద్ధ ప్రాతిపదిక న ప్రభుత్వం వెంటనే ఎరువుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు రాష్ట్ర కౌన్సిల్ 101 మంది, పదిమంది కాండేట్ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలాగే 31 మంచి సభ్యులు ఇద్దరు ఆహ్వానితులతో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇక సెక్రటేరేయట్, అసిస్టెంట్ సెక్రటరీ, సెక్రటరీ లను పార్టీ జాతీయ మహాసభల అనంతరం విజయవాడలో కౌన్సిల్ ఏర్పాటు చేసి జాతీయ నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ లకు అర్జెంటు పనులు ఉన్న కారణంగా సెక్రెటరీ ఎన్నిక వాయిదా పడినట్లు తెలిపారు. వారిచ్చిన సూచనలు మేరకు అప్పటివరకు సెక్రటేరియట్, అసిస్టెంట్ సెక్రటరీలు, రాష్ట్ర సెక్రటరీ యధాతంగా కొనసాగించాలని సూచించారన్నారు. రాష్ట్ర మహాసభ కేవలం రాష్ట్ర కౌన్సిల్ ఎన్నుకోవడంతో ముగిసింది అన్నారు. కౌన్సిల్ సమావేశం రాష్ట్ర కార్యవర్గాన్ని, కార్యదర్శి వర్గాన్ని, అసిస్టెంట్ సెక్రటరీలను, సెక్రటరీలను ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మీడియా రాష్ట్ర మహాసభ విజయవంతంలో పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

**రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవమైన తీర్మానాలు ఇవే**

ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలలో 62 తీర్మానాలను మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అవి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం,కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో జరుగుతున్న ముస్లిం మైనార్టీలపై దాడులను ఖండిస్తూ, ఆచార వ్యవహారాలపై వేధింపులను ఖండిస్తూ, ఉపాధి రంగం నుండి ముస్లింలను దూరంగా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్న తీరును విమర్శిస్తూ, ముస్లిం మైనార్టీలపై ఉన్న వివక్షను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇన్సాఫ్ ఆధ్వర్యంలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది.విశాఖ సమగ్ర అభివృద్ధి ద్వారానే ఆర్థిక ప్రగతి సాధించుకోవచ్చని తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్తో మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. (తరువాయి 4లో...)

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



4



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కొత్తపట్నం మండల కేంద్రంలోని శివాలయం వీధి నందు గల షా ఎంటర్ప్రైజెస్ రిటైల్ ఎరువుల దుకాణంను తనిఖీ చేసి రైతులకు యూరియాను అధిక ధరకు అమ్ముతున్నట్లు రైతుల ద్వారా తెలుసుకొని 6ఏ కేసు ఫైల్ చేయడం జరిగింది. సుమారు 4.86 మెట్రిక్

# ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా చర్యలు

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 26)**

ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణంలోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు అవసరమైనన్ని విత్తనాలు, యూరియా, డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన :** బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని





4

# నేరాల నియంత్రణకు "డేగ కన్ను" లా

**పనిచేస్తున్న పోలీస్ డ్రోన్లు**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**డ్రోన్ కెమెరాతో మరింత సమర్థవంతంగా**
**పోలీస్ విధుల నిర్వహణ**
**నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి,**
**ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 26)**

నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి కీలక పోలీసింగ్ విభాగాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ

4

# మదర్ థెరిసా సేవాస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 26)**

క్రిష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ , మార్కాపురం లోని ఎన్ఎస్ఎసఎ యూనిట్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వాయిస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రంగనాయకులు నాయకత్వం వహించారు. మదర్ థెరిసా సేవాస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేదలు, అనాథలు, రోగులు కోసం ఆమె చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. విద్యార్థులు మదర్ థెరిసా చూపిన సేవామార్గాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ పి.వి.అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు.

# గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలి

**వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు**



**(షణ్ముఖవెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్దించాలని, విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ అభయ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**రాయపాటి అరుణ**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

సంతనూతలపాడు నియోజకవర్గంలో పి గుడిపాడు సమీపంలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రత్యేక పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు రాయపాటి అరుణ పాల్గొని గోసంరక్షణ శాలను పరిశీలించారు. అనంతరం శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు మొక్కలు నాటారు.అనంతరం రాయపాటి అరుణ మాట్లాడుతూ శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి దాతలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాస్ రెడ్డితో అలాగే సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. ఎన్ విజయ్ కుమార్ తో చర్చించి ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.దాతలు పంపించవలసినటువంటి ఎస్‌బీఐ అకౌంట్ నెంబర్ 37978709410, ఐఎఫ్ఎస్‌సీ ఎస్‌బీఐఎన్ 0020488, ఫోన్‌పే నెం 9848815712 ద్వారా దేవాలయ అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన ధర్మకర్త తిరుమలిశెట్టి అంజిబాబు, వెంకట్, శివ పార్వతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాయపాటి అరుణ శ్రీ అభయా వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన ధర్మకర్త తిరుమలిశెట్టి అంజిబాబుకు రూ.50,016లు అందజేశారు.

# ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా చర్యలు











కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్ సి ఐ గోదాములో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. మీరు విద్యార్థి దశలో ఎలా చదివారో... అలానే విద్యార్థులను ఇష్టంగా చదివించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. యాజిలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలించారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడు తున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా... అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నారు. మీ సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టేలో మీ అర్జీని వేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలు బాగా చెబుతున్నారా మీకు అర్థమవుతుందా, మీకు అర్థమయ్యేలా విద్యా బోధన ఉంటుందా... అంటూ విద్యార్థినీలు ఎం రత్నశ్రీ, ధనలక్ష్మి నుంచి వివరాలు రాబట్టారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. మీరు బాగా చదివి ఉపాధ్యాయ వృత్తి లోకి ఎలా వచ్చారో అదే స్ఫూర్తితో విద్యార్థులను చదివించండి. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి, వారికి కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

### రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందరాదన్నారు.

ముందుగానే సాగునీరు విడుదలవుతున్నందున పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు తెలిసేలా అన్ని గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

### స్వామిత్వ సర్వే సరిగా చేయండి

స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యలు, తేడాలు ఉండరాదని హెచ్చరించారు. అధికారులలో సమన్వయం కొరవడటంతో సర్వే జరుగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా చూడాలని హెచ్చరించారు.

### అంగన్వాడీ కేంద్రం పని తీరుపై అసహనం

అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల గురించి వివరాలు అడిగారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాలతోనూ ఆయన మాట్లాడారు. ఆట పాటలతో ఎలా విద్యా బోధన అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు ఉన్నారు.

# నేరాల నియంత్రణకు "డేగ కన్ను" లా







సమర్థవంతమైన నిఘాను కొనసాగిస్తున్నామని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. మార్కాపురం రూరల్ మండలం, కోలభీమినిపాడు గ్రామానికి చెందిన బి పోలిరెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అత్యాధునిక డీజేఐ ఏఐఆర్ 3ఎస్ మోడల్ డ్రోన్ కెమెరా ను జిల్లా ఎస్పీకి అందచేసినారు. పోలీస్ శాఖకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. డ్రోన్ కెమెరాలు "డేగ కన్ను"లా పనిచేస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా జూదం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకునే ప్రాంతాలను డ్రోన్ల ద్వారా పసిగట్టి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, తోటలు వంటి ప్రాంతాలను గుర్తించి ముందస్తు నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, విఐపీ బందోబస్తు, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉండే వ్యక్తుల కదలికలపై డ్రోన్ల ద్వారా గమనించడం జరుగుతోందన్నారు. ఇటీవల వెలిగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఓ బాలుడిని డ్రోన్ కెమెరా సహాయంతో గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని జిల్లాలో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మ రావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన యం వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

టన్నుల యూరియాను సీజ్ చేయడం జరిగింది. మొత్తం సీజ్ చేసిన యూరియా నిల్వల విలువ రూ.28,782 ఉంటుందని తెలిపారు. అనంతరం రాజుపాలెంలో గల బాలాజీ ఏజెన్సీస్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. నిల్వలు, స్టాక్ తనిఖీ చేసి రైతులను కూడా విచారించారు.



# ప్రజా సమస్యల పై ఉద్యమాలు మరింతగా ఉధృతం

డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్తో మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా, ముస్లింలను వేధించే విధంగా తీసుకువచ్చిన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్టీసీ స్థలాలను వంటి సంస్థకు కేటాయిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 137ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీవే నిర్వహించాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ సిబ్బంది ద్వారా నడిపించాలని, స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు జరిగేందుకు తక్షణమే మూడు వేల కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, 10,000 కు మందికి పైగా సిబ్బంది నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం తీసుకువచ్చిన 11 రకాల రిజర్వేషన్ యాకులను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

ప్రభుత్వ బ్యాంకుల్లోనే ఉద్యోగ కార్మికుల ఖాతాలు ఉంచాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న పరిమితి పేదలకు నష్టమని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అంటూ తీర్మానాన్ని రాష్ట్ర మహాసభలలో ప్రవేశపెట్టడం జరిగింది. మహిళా సాధికారత, రక్షణ భద్రతపై ప్రభుత్వం సాధించాలంటే డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. న్యాయవాదుల రక్షణ దక్షిణ కోసం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. వెనకబడిన సత్య జిల్లా సమగ్ర అభివృద్ధికై తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, విద్యార్థి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు విద్యాసంస్థల్లోకి అనుమతి నిరాకరిస్తూ ఇవ్వడాన్ని తక్షణమే విరమించుకోవాలని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నైపుణ్యం కలిగిన ప్రభుత్వ డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. దేశంలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.50 వేల కోట్లు ప్రభుత్వ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది.ఉత్పత్తి పారిశ్రామికవాడిలో ఏపీ ఐ సి ఆధ్వర్యంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 58 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.చేతి వృత్తిదారుల సమస్యలపై తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.కొప్పర్తి మెగా పారిశ్రామిక కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ను ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమరావతికి తరలించడానికి వ్యతిరేకిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది.ఏపీ సైబర్నెట్లను ప్రైవేటు పరం చేయొద్దంటూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఆపరేషన్ బుడమేరును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఇవే కాకుండా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 10 సమస్యలపై తీర్మానాలను రాష్ట్ర మహాసభలను ప్రవేశ పెట్టడం జరిగింది. వీటిని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం



## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**సమర్థవంతమైన పోలీసింగ్‌తో పాటు సిబ్బంది సంక్షేమానికి సదా కృషి చేస్తాం**

**సమాజ రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన సిబ్బందిని పోలీస్ శాఖ ఎప్పటికీ మరచిపోదు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన, రిటైర్ అయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు, హెూం గార్డులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. సమర్ధవంతమైన పోలీసింగ్‌తో పాటు సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన సిబ్బందిని పోలీస్ శాఖ ఎప్పటికీ మరచిపోదన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మరణించిన మరియు రిటైర్ అయిన పోలీసు సిబ్బంది కుటుంబాలతో, హెూమ్ గార్డ్స్ వారి యొక్క సంక్షేమం కొరకు జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితోనూ స్వయంగా మాట్లాడి, వారికి అందాల్సిన ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి చెందవలసిన రిటైర్మెంట్ ప్రయోజనాలు మరియు ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు త్వరితగతిన అందేలా చూస్తామని, వారి పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత డిపిఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలుసుకొని, వారికి త్వరిత గతిన కారుణ్య నియామకం పొందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రిటైర్డ్ సిబ్బంది ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఎస్పీ పలు సలహాలు సూచించారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, సర్వీస్ నందు లేకపోయినా మనం ఎప్పటికీ ఒకే పోలీస్ కుటుంబమని, ప్రకాశం పోలీసులు ఎల్లవేళలా వారికి బాసటగా ఉంటారని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజాసేవకై అంకితమై రిటైర్మెంట్ పొందిన సిబ్బందిని మరియు వారి కుటుంబాలను కలుసుకోవడం ఆనందంగా ఉందని, వారి యొక్క సేవలను పోలీసు వ్యవస్థ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చిన తనను నేరుగా కలవచ్చునని ఎస్పీ తెలియజేశారు. దూర ప్రాంతాల వారికి జిల్లా పోలీస్ కార్యాలయానికి ప్రత్యక్షంగా రావలసిన అవసరం లేదని, సంబంధిత సమాచారం ఫోన్ ద్వారా అందించవచ్చు లేదా సమీపంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. విధులు నిర్వర్తిస్తూ మరణించిన స్వర్గీయ మురళి సతీమణి సుధారాణికి ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద రూ.25,000 చెక్కును జిల్లా ఎస్పీ అందచేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఏవో పీవో విజయ కుమార్, డీపీఓ సూపరింటెండెంట్‌లు సంధానిబాషా, డి.శైలజ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఉన్నత లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)

ప్రకాశం జిల్లా పొదిలి లోని శ్రీ వివేకానంద విద్యాసంస్థలలో ఒకటైన శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ముందుగా కళాశాల కరెస్పాండడెంట్ కేవీ రమణారెడ్డి, డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలు శ్రీనివాసరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల బోనం శ్రీనివాసరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, ఇంచార్జి మహేశ్, ఏఓ అశోక్ బండి, అధ్యాపకులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులకు ఒక మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలతో కేరింతలు కొట్టారు.

# మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)

ఉలవపాడు మండల పరిధిలోని మన్నేటి కోట, ఆత్మకూరు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయధికారి డి.విజయ కుమార్ అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను ఈ పంట నందు నమోదు చేసుకోవాలని, మరియు ఇన్సూరెన్స్ ను రైతులు ఈ నెల 30 వ తేదీ లోపు కట్టుకోవాలని తెలియజేసారు. జనము, జీలుగ విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక, అజయ్, రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ వివోఏను ఘనంగా సన్మానించిన పొదుపు గ్రూపు సభ్యులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 26)

కంభంలో మంగళవారం స్థానిక పొదుపు సంఘాలు తెలుగు వీధిలోని బెస్తవారి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసుకున్న మీటింగులో కంభం గ్రామ సంఘం నాలుగవ వివోఏ ఉయ్యాలవాడ. రత్నమ్మకు ఆగస్టు 15 సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు పొందినందుకు గాను తెలుగు వీధిలోని స్వయం సహాయక సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాస శిక్షణ పూర్తి



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఆగస్టు 26)

టంగుటూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న కురిచేడు ఝాన్సీలక్ష్మీబాయి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల్లో నెల రోజుల పాటు ఆన్ లైన్, ఆఫ్ లైన్ తరహా లో నిర్వహించిన వ్యక్తిత్వవికాస శిక్షణకార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన శిక్షణ తరగతులలో ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా ఝాన్సీ లక్ష్మి బాయికి సర్టిఫికేట్ ప్రధానం చేయడం పట్ల మండల వాసులు, ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు.

# సహకార రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

సహకార రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యవసాయ రంగంతోపాటుగా గొర్రెల మేకల పెంపకం దారులకు కూడా మేలు జరుగుతుందని రైతు సంఘం మాజీ కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని కాపు కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఏడవ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడిన తర్వాతనే వారికి ఫెడరేషన్ ఏర్పాటు చేసిందని ప్రభుత్వం ఆ ఘనత మీ సంఘానికి దక్కిందని అన్నారు. 24 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘాలు తెలుగుదేశం కుటమికి ఓట్లు వేసి గెలిపించా రని గెలిచిన తర్వాత సమస్యలను మరిచిపోయారని అన్నారు. కేంద్రంలో బిజెపికి సంబంధించిన వ్యాపారవేత్త యూరియాకు సంబంధించి కొత్త రకాన్ని కనిపెట్టారని అది కొంటేనే రైతులకు రాష్ట్రంలో యూరియా ఇవ్వాలని ప్రతిపాదన చేస్తే దానిని తూచి తప్పకుండా పాటిస్తూ రైతులకు యూరియా ఎరువులు అందించలేని పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఎన్సిడిసి కింద 250 కోట్లు గొర్రెలు మేకలకు సంబంధించిన నిధులు ఉన్నాయని వాడిని ఆ సంఘాలకు అందించిన పరిస్థితి లేదని వాటికోసం పోరాడాలని అన్నారు. 26, 27 తేదీలలో జరుగు రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆయన కోరారు. ఈ మహాసభలలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు కిల్లర్ పెద్దబ్బాయి, శ్రీరామ్, తిరుపతయ్య, కృష్ణారావు, ఆంజనేయులు, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆక్వా గార్డును బహూకరించిన జయ రామారావు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 26)

మండలంలోని జగన్నాధపురం గ్రామ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులు ఫ్లోరిన్బారినపడకుండా ఆరోగ్యవంతంగా ఉండాలనే తలంపుతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్సెట్టి వెంకట జగన్ బాబుతన అనుచరుడైనఒంగోలువాస్తవ్యులైన బొగ్గరపు జయరామారావు ఆయన సతీమణిసరోజలకుపాఠశాలవిద్యార్థుల యొక్క దాహార్తిని తీర్చేందుకు మీ వంతు సహకారంఅందించాలని కోరగాఅందుకు ఆదంపతులు వెంటనే స్పందించి తమవంతు సహాయంగా సుమారు 15 వేల రూపాయ లు విలువ చేసే ఆక్వా గార్డును పాఠశాలకు విరాళంగా అందజేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి అయిన అచ్యుతసుబ్బారావు కి తెలిపి, మినరల్ ఆక్వాగార్డును ప్రారంభించేందుకు ఆయనను ముఖ్య అతిథి గాను, తుమ్మలచెరువు పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ వై శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ తంగిరాల అనిల్ కుమార్లనుఆహ్వానించారు. వీరితో పాటు దాత బొగ్గరపు జయరామారావులు కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అచ్యుత సుబ్బారావు, కాంప్లెక్స్ చైర్మన్ వై శ్రీనివాసరావులు సంయుక్తంగా మాట్లాడుతూ ఒంగోలు వాస్తవ్యులు బొగ్గరపు జయరావు, వారి సతీమణి రోజలకు విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రేమ, అభిమానం, మమకారాలకు అభినందనలు తెలిపారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండలంలోని ఏ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నప్పటికీ ఆయన పాఠశాలలోనీ విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తారన్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న రోడ్లకు ఇరువైపుల పొదలతో కూడిన ముళ్ళ చెట్లను తన సొంత నిధులతో తొలగించి జన సంచారానికి అనువుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సామాజిక సేవచేసేందుకు ముందుంటారన్నారు. అంతేకాక విద్యార్థులకువిద్యాసామగ్రిని,తెలుగులో వెనుకబడినవిద్యార్థులకు ప్రత్యేకమైన బుక్కులను తయారుచేసి వారికిఉచితంగానే పంపిణీ చేయడం గొప్ప విశేషం అన్నారు. సొంత నిధులతో ఆయన పనిచేసిన చోట్లల్ల సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. దీంతో ప్రతి ఒక్కరూ వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసిన వారికి ప్రజల మన్ననలు తప్పవని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఎం, అనూష, పాఠశాల కమిటీ చైర్మన్ తంగిరాలఅనిల్కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉలవపాడు డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఈక్వాలిటీ డే, మదర్ థెరిస్సా దినోత్సవం

(షణ్ముఖవెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)

మండల కేంద్రమైన విలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉమెన్ ఈక్వాలిటీ డే ,మదర్ థెరీసా జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి.ఎల్. సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. డి. సుజాత గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహిళా సాధికారత , సమాజంలో సమాన అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందంజ వేయాలని, మదర్ థెరీసా సేవా తత్వాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి సుజాత గారు మహిళలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఎరువుల షాపులు తనిఖీ







**(షణ్ముఖవెలుగు, పొదిలి, ఆగస్టు 26)**

పొదిలి గ్రామపంచాయతీలో ఉన్న ఎరువుల దుకాణాల పై ఎన్ఫోర్స్మెంట్ టీం అయిన తాసిల్దార్, ఏఎస్ఐ, మండల వ్యవసాయ అధికారి పొదిలి వారు సంయుక్తంగా కొన్ని ప్రైవేటు ఎరువులు షాపులు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా భాగంగా యూరియా అమ్మకాలు చేస్తున్నటువంటి డీలర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది . ఈ తనిఖీల్లో భాగంగా 2.90 మీటర్స్, రూ.31,900 విలువ గల అమ్మకాలకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడం వలన ఆ పత్రాలు అందజేయు వరకు ఆ స్టాక్ యొక్క అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు అందరూ రైతుల అవసరాలను గుర్తుంచుకొని కృత్రిమ కొరత సృష్టించకుండా యూరియాను రైతులకు అవసరమైన మేర సకాలంలో ఎమ్మార్పీ రేటుకే అందజేయాలని కొనుగోలు సమయంలో తప్పక రసీదులు రైతులకు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్లు,స్టాక్ బోర్డులు ఎప్పటికప్పుడు విధిగా రాయాలని రైతులకు తెలిసే విధంగా స్టాక్ బోర్డులు అమర్చుకోవాలని ఆయన డీలర్ ని హెచ్చరించారు. అలా చేయనటువంటి డీలర్లపై ఎరువులు చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ పొదిలి సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)**


ఉలవపాడు గ్రామం నుండి సుబ్బరాయుడు సత్రం గ్రామం పోవు మార్గంలో బహిరంగ ప్రదేశంలో మంగళవారం పేకాట ఆడుతున్నటువంటి నలుగుర వ్యక్తులు ఆత్మకూరి నవీన్, పాములపాటి సంతోష్, కామంచి రవి, రావూరి మధుబాబు లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె అంకమ్మ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వినాయకచవితిని సంతోషంగా జరుపుకోవాలి

**(షణ్ముఖవెలుగు, బాపట్ల, ఆగస్టు 26)**

బాపట్ల, వినాయక చవితి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి , జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారు చెప్పారు. విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని వారు కోరారు.

# కృషి - పట్టుదల - సాధన లేకుండా... విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్లు వెదకటం లాంటిది







**(షణ్ముఖవెలుగు, పొదిలి, ఆగస్టు 26)**

శ్రీ వీరిశెట్టి కాలేజీ ఫ్రెషర్స్ డే (స్వాగత వేడుకలు) కార్యక్రమం చైతన్య భారతి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. కాలేజీ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన పొదిలి మండల తహసీల్దార్ మద్దుల వెంకట కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ కృషి - పట్టుదల - సాధన లేకుండా... విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ళు వెదకటం లాంటిదని పేర్కొన్నారు. బిట్స్ అమరావతి ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, బిట్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావులు ప్రసంగిస్తూ సంస్కారం లేని చదువు స్మశానంలోని శవం లాంటిదన్నారు. విద్యార్థులు సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మొగ్గ ఏ విధంగా అయితే పుష్పంగా వికసించి రంగును, పరిమళాన్ని వెదజల్లుతుందో, అదే విధంగా విద్యార్థులు తమలో అంతర్లీనంగా ఉన్న సుగుణాలను, మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని వికసింప చేసుకోవాలన్నారు. పొదిలి మాజీ జెడ్పీటీసీ సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంటా సాయి సురేష్ పాల్గొని ప్రసంగిస్తూ చదువుతో పాటు గర్వం, అహంకారం విడనాడాలని, పండ్లు ఉన్న చెట్లు వంగి ఉన్నట్లే, ఎదిగే కొద్ది ఒదిగి ఉన్నవారే మహనీయులు, గొప్పవారుగా వెలుగొందుతారని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులను (మాతృమూర్తులు), పెద్దలను గౌరవించిన ఎడల మీరు చదువుకుంటున్న చదువుకు సార్ధకత చేకూరుతుందన్నారు. మోటివేషన్ స్పీకర్ డాక్టర్ డీజే బాబు, బిట్స్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, వీరిశెట్టి కాలేజీ డైరెక్టర్ కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ నరసింహారావు, అధ్యాపకులు కిరణ్మయి, తదితరులు ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.










# చెన్నుపాడు, బోగనంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది









**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 26)**

మండలంలోని చెన్నుపాడు, బోగనంపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రాము మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకూ పంట నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని సూచించారు . ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలిపారు. మండలంలో సాగు చేసే పంటలకు ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని (ఎకరాకు) వరికి రూ.860.00 కంది రూ .430.00 , సజ్జ రూ.156.00 మినుము రూ .205.00 నువ్వులు రూ .180.00, ఎర్ర మిరపకు రూ.4500.00 దీనికి సంబంధించి ప్రకాశం జిల్లాలో ఇ సి ఐ సి లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అనే ఇన్సూరెన్స్ కంపెనీకి రైతులు మీ ప్రీమియం ఆగస్టు 31లోపల, ప్రీమియం చెల్లించాలని తెలియజేసారు.అన్నదాత సుఖీభవ లో లబ్ది పొందని రైతులు చనిపోయిన వారు, తప్పుగా ఆధార కార్డ్ లింక్ అయినవారు, బ్యాంక్ నందు ఎన్ పి సి ఐ కాని రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సచివాలయం లో సరిచేసుకోవాలి సూచించారు.తదుపరి రెండు గ్రామాలలో నెలవారి పాడి పంటలు మ్యాగజైన్స్ రైతులకు పంపిణీ చేశారు.అలాగే .కంది పంట వేసే రైతులు ఎకరానికి 2- 3 కిలోల విత్తనం వేయాలని, తెగులు సోకకుండా కిలో విత్తనానికి 3గ్రాముల కార్బన్ డైజిమ్ లేదా లేదా మెంకోజబ్ లేదా స్ప్రింట్ కలిపి విత్తుకోవాలి అని సూచించారు.

ఎకరానికి 2టన్నుల పశువుల ఎరువు మరియు 8కిలోల నత్రజని మరియు 20కిలోల భాస్వరం వేసుకోవాలని తెలిపారు.తదుపరి రెండు గ్రామాలలో కంది పంటను పరిశీలించి కంది పెరిగే దశలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తుంది, కావున వీటి నివారణకు లీటరు నీటికి క్లోరోపైరిపాస్ 2.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసి రాకుండా నివారించి పైరును కాపాడుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్. మస్తాన్ భాష, ఎంపీ ఈ ఓ షేక్.రసూల్,గ్రామ పశు వైద్య సహాయకులు ఎన్.పుల్లయ్య బోగనంపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్. మౌలాలి, గ్రామ పశు వైద్య సహాయకులు షేక్ నూర్జన్, రెండు గ్రామాల పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీరు చేయదలచుకున్న కార్యక్రమాలలో ఏవిధమైన విఘ్నాలు లేకుండా ఆ విఘ్నేశ్వరుని కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు.

# దళిత గిరిజన బడ్జెట్ వాచ్





## ప్రకాశం జిల్లా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సమర్థవంతంగా పనిచేయాలి

### రాష్ట్ర కన్వీనర్ దళిత గిరిజన బడ్జెట్ వాచ్, అల్లడి దేవకుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ రూపొందించిన ఎస్. ఓ. పి నీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని దళిత గిరిజనుల సంఘాల నాయకులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా బడ్జెట్ వాచ్ సమావేశం జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత న జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా దళిత, గిరిజనుల నివాస ప్రాంతాలు, కుటుంబం, వ్యక్తి అభివృద్ధికి కృషి చేయాలని సబ్ ప్లాన్ చట్టం చెబుతుందని, దానిని సమర్థవంతంగా అమలు చేసినాడు దళిత కాలనీలు అభివృద్ధి చెందుతాయని వారన్నారు . కరవది సుబ్బారావు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సిటిజన్ ఆడిట్ నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం-1989 లో వచ్చిందని 2023లో నమోదైన అత్యాచారాల మొత్తం సంఖ్యలో తగ్గుదల చూపించినప్పటికీ ఇది ఆందోళన కలిగించే అంశంలుగా చట్టంలోని నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. యానాది హక్కుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో అణగారిన వర్గాల పై అమలకు రోజుకు సగటున 7 అత్యాచారాలు నమోదు అవుతున్నాయని, ప్రతి వారానికి 4 అత్యాచారాలు ప్రతి నెల 5 హత్యలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వెళ్లబుచ్చారు. 2023 సంవత్సరంలో నమోదైన కేసులు సంఖ్య 12.6% నికి తగ్గినప్పటికీ షెడ్యూల్ కులాల పై జరిగిన హత్యల సంఖ్య 2022లతో పోలిస్తే యధావిధిగా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్ సెంటర్ స్టేట్ మహిళ కో-ఆర్డినేటర్ ఎం. హేమలత, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు, కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె. రఘురాం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి, పౌర సమాజ నాయకులు గుమ్మళ్ళ నరసింహారావు, మాజీ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు యోబు, ఏలియా, బిల్లా శరత్, యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మధర్ థెరిస్సా జయంతి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 26)**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహినీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వినాయకచవితి శుభాకాంక్షలు

### ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడంజరిగింది. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి మనకు ఆనందమయ జీవితం ప్రాప్తిస్తుందన్నారు. మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి,

# మీడియా మిత్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు

### వినాయక నిమజ్జనాల్లో పోలీస్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి , మీడియా మిత్రులకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా ప్రజలు పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని, నియమాలు గౌరవిస్తూ సంతోషంగా వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలందరికీ సకల శు భాలు కలగాలని, వారి జీవితాల్లో విఘ్నాలు తొలగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులేకుండా మరియు ప్రజలకు అసౌకర్యం కల్గకుండా జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న వినాయక మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుండి అనుమతులు పొంది ఉండాలని, వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నిబంధనలు ప్రకారం స్పీకర్లు, మైకులు ఆపి వేసే విధంగా విగ్రహా ఉత్సవ కమిటి నిర్వాహకులు చూసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద తాత్కలిక సిసి కెమెరాలు, ముఖ్యంగా రాత్రి వేళల్లో విగ్రహాల వద్ద ఒకరిని కాపాలా, పర్యవేక్షించుకునే బాధ్యత విగ్రహా ఉత్సవ కమిటి నిర్వహకులదేనని, ఎక్కడైనా ఏవైనా సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 112, 100 ద్వారా సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 26)**



కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ కనిగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసు కొనే ప్రయత్నంలో ఎదురయ్యే అడ్డంకులు తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ గణనాధుడిని హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారని చెప్పారు. శాంతి సౌభాగ్యాలతో జీవితాన్ని గడపటానికి అవసర మైన శక్తిని ప్రజలకు కలిగించాలని తాను విఘ్నేశ్వరుడిని ప్రార్థి స్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా క్రిమిలేరు విధానాన్ని రద్దు చేయాలి

### మాల ఉద్యోగుల సంఘం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, క్రిమిలేరు విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్ర ఒంగోలు చేరుకుంది. యాత్రకు మాల ఉద్యోగసంఘాల నాయకులు, దళిత సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. వర్గీకరణ పేరుతో రెండు వర్గాలుగా చిలిస్తే భారతదేశాన్ని కూడా రెండు వర్గాలుగా చీలే అవకాశం ఉంటుందని దానిని ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ మాలలంతా ఒక తాటిపై ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలల ను మాదిగలను విభజించి పాలించాలని ఉద్దేశంతో రెండు వర్గాలుగా విభజించారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వర్గీకరణ వలన మాదిగల కూడా తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చాపురం వరకు యాత్ర సాగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే వర్గీకరణను పునరాలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు నీలం నాగేంద్ర, చప్పిడి వెంగళరావు, మాల ఉద్యోగులు, మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# ఉలవపాడులో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)**




మండల కేంద్రమైన ఉలవపాడు మెయిన్ రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




# వినాయకచవితి శుభాకాంక్షలు జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 26)**

విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపు కొంటారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడంజరిగింది. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి మనకు ఆనందమయ జీవితం ప్రాప్తించును. కనుక మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినాయకచవితి ప్రకృతి కార్యక్రమంలో జడ్పీ విద్యార్థులు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 26)**

మండల కేంద్రమైన తర్లు పాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు ఎం,సుధాకర్ ఆధ్వర్యంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకొని బంకమట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణరహితంగా వినాయక చవితిపండుగను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దీంతో స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ పాఠశాలలో భాగంగా ఈ సృజోత్సవ కార్యక్రమాలు పాఠశాలలో జరుపుకోవటం జరుగుతుందనిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం, సుధాకర్తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 26)

మండలంలోని తర్లపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీసాయి ట్రేడర్స్ ఎరువుల దుకాణం నందు మండల తహసీల్దార్ కిషోర్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి పి.జోష్నాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యూరియా నిల్వలను పరిశీలించారు. యూరియా 36ఎంటీ రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎంఆర్పీ ధర కు మించి అమ్మితే చర్యలు ఉంటాయని తెలిపారు. స్టాక్ నిల్వలు స్టాక్ బోర్డు నందు ప్రతి రోజు అప్డేట్ చేయాలని సూచించారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 26)

యూరియా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే 6-ఏ కేసుతోపాటు ఎరువుల లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. మర్రిపూడిలోని శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ అను ఎరువుల దుకాణం ను సోమవారం ఏ ఓ, వెంకటేష్, తహసీల్దార్ జనార్దన్, హెడ్ కానిస్టేబుల్ సలీంతో కలిసి తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. స్టాక్ వివరాలను రోజువారీగా బోర్డులలో నమోదు చేయలన్నారు. నిత్యం ఎంతమేర ఎరువులు అమ్మకం జరుగుతుం దో ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలన్నారు.ఎరువులు, పురుగుమందుల దుకాణాల డీలర్లు ఎరువులను అక్రమంగా నిల్వలు ఉంచి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మండలంలో రేషన్ షాపుల తనిఖీ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 26)

మండల తహశీల్దారు వారు మండలంలో నారప్పల్లి, వీరరామపురం గ్రామాలకు చెందిన రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి స్టాక్ వివరములను, వసతులను తెలుసుకున్నారు. 65 సంవత్సరములు పైబడిన వారికి తప్పకుండా ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయవలెనని ఆదేశించారు. నిత్యావసర సరుకుల పంపిణీ విషయములో ఎటువంటి అవకతవకలు జరిగిన తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధముగా వేములపాడులో మండల అగ్రికల్చర్ అధికారి రవికుమార్ తో కలిసి ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి అక్కడి స్టాక్ వివరములు తెలుసుకున్నారు. తహశీల్దార్ గారితో పాటు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ రసూల్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఒంగోలులో మాలల ర్యాలీకి మైక్ పర్మిషన్ ఇవ్వని చంద్రబాబు, పోలీసులు

**టపాసులు కాల్చటానికి కూడా అడ్డుపడిన కూటమి ఖాకీలు**
**రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ సందర్భంగా మాలలపై పోలీస్ ఎమర్జెన్సీ**
**దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కుప్పం నుంచి ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఒంగోలుకు చేరుకున్న సందర్భంగా ఒంగోలులో మాలల ర్యాలీకి పోలీసులు మైక్ పర్మిషన్ ఇవ్వలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు నీలాయపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ కూటమి ఖాకీ పాలనపై ధ్వజమెత్తారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు తుల్లిబిల్లి ఆశోక్ బాబు, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంది. ఈ యాత్ర నిర్వహకులైన మాల సంఘాల జె.ఎ.సి. చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు, దళిత నాయకులు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు ఎదురేగి ఒంగోలు పట్టణములోనికి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి. మోడీ, చంద్రబాబు మనువాద కుట్రలను తిప్పికొట్టండి, అంబేద్కర్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ మాలలు నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న తిరుపతి మాజీ ఎం.పి. చింతా మోహన్ తదితర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్ర లక్ష్యాలను మీడియా వారితో పంచుకున్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరుగుతున్న మాలల ర్యాలీని అడ్డుకోవాలనే చంద్రబాబు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒంగోలు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ. వై.నాగరాజు హుటహుటిన అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చారు.




మాలల ర్యాలీ ముందుభాగంలో ఉన్న మైక్సెట్ అమర్చిన వ్యాన్ నిర్వహకులను త్వరగా వెళ్ళిపోవాలంటూ హెచ్చరించారు. మైక్ పర్మిషన్ లేదంటూ మాలలు మాట్లాడుతున్న మైకు నిలిపివేశారు. ఒంగోలు డి.యస్.పి.కి మైక్ పర్మిషన్ కొరకు పెట్టిన పిటిషన్ ను ఒన్ టౌన్ సి.ఐ.కు చూపించగ మీరు పర్మిషన్ కొరకు పెట్టుకున్నారే కానీ ఒంగోలు డి.యస్.పి. పర్మిషన్ ఇవ్వలేదన్నారు. అంతట వైర్లెస్ సెట్లో అందుబాటులో ఉన్న ఒన్ టౌన్, టు టౌన్ పోలీసులను పిలిపించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పేరుతో మాలల ర్యాలీకి అడుగడుగున ఆటంకాలు కల్గించారు. హెచ్.సి.యం. కాలేజ్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ చేరేటప్పటికి పోలీస్ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను పాటిస్తూ మాలల ర్యాలీ పట్ల ఒన్ టౌన్ సి.ఐ. నిరంకుశంగా ప్రవర్తించారు. పోలీస్ ఆంక్షలు, బెదిరింపుల మధ్య మాలల ర్యాలీ ఎట్టకేలకు నీలంపాలెం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ మాల యువకులు ఉత్సహంతో టపాసులు పేర్చిపోయారు. టపాసులను సి.ఐ. ఆదేశాలతో పోలీసులు లాక్కున్నారు. అంతట దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు పోలీస్ మైక్ పర్మిషన్ ఇవ్వకపోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే అన్నారు. ఒంగోలులో అనేక రాజకీయపార్టీల, కులసంఘాల కార్యకలాపాలకు లేని మైక్ పర్మిషన్ కేవలం మాలల ర్యాలీకి మాత్రమే ఎందుకని ఒన్ టౌన్ సి.ఐ. నాగరాజును ప్రశ్నించారు. దళిత నాయకుడు నీలం నాగేంద్రరావు దగ్గర ఉండి మాల యువకులచే టపాసులు పేల్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతు పార్లమెంట్లో 2/3 వంతు మెజార్టీతో రాజ్యాంగ సవరణ జరపాల్సిన ఎస్సీ వర్గీకరణ బిల్లును సుప్రీం కోర్టు ద్వారా మోడీ మద్దతుతో కూటమి ప్రభుత్వం మనువాద తీర్పు చెప్పించింది అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కూడా క్రిమిలేయర్, ఎస్టీల వర్గీకరణ జరుపకుండా కేవలం ఎస్సీల వర్గీకరణ జరిపి తెలంగాణ, ఆంధ్ర ప్రభుత్వాలు ఎస్సీలను చీల్చాయన్నారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్రను పోలీసులచే అడ్డుకోవలనుకోవడం చంద్రబాబు ప్రభుత్వ రెడ్‌బుక్ ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం అని నీలం ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమములో వివిధ సంఘాల నాయకులు చప్పిడి వెంగళరావు, దారా అంజయ్య, కాకుమాను రవి, మేడిద రవి కుమార్, గుంటుపల్లి రాజు, ఏరిచర్ల రమేష్, పిల్లి మాల్యాద్రి, బాదుల్లా, కృష్ణయ్య, శ్రీరాములు, మేడికొండ లక్ష్మీనారాయణ, ఏలూరి శ్రీను, దేవరపల్లి రమణయ్య, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు సిద్ధమైన గణనాథులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

వినాయక చవితి ఉత్సవాలకు గణనాథుడు సిద్ధమయ్యాడు పండుగను వారం రోజులు ముందు నుంచే జిల్లా అంతట ఉత్సవాల సందడి కనిపిస్తుంది ముఖ్యంగా యువత అత్యంత అమితంగా ఇష్టపడే ఈ పండుగను తమ కాలనీలో, గ్రామాల్లో ఏర్పాటు చేసి విగ్రహాల గురించి అందరూ చెప్పుకోవాలని విధంగా భారీ విగ్రహాలతో పాటు మండపాలను ముస్తాబు చేస్తున్నారు, పలుచోట్ల పర్యావరణాన్ని కాపాడేందుకు కాలుష్య రహిత విగ్రహాల పైన ఆసక్తి చూపుతున్నారు, 10 అడుగుల నుండి 25 అడుగుల వరకు ఎత్తు ఉండే విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు







వివిధ ఆకారాల్లో రూపుదిద్దుకున్న గణనాథుని విగ్రహాల కొనుగోలు చేస్తున్నారు ఒక్కొక్క విగ్రహం ఎత్తు ఆకారం, ఆకర్షణను బట్టి సుమారు 30,000 నుండి విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు, రాజస్థాన్ కళాకారులతోపాటు, స్థానిక కళాకారులు అందుకు అనుగుణంగా ఆకట్టుకునే ఆకృతులతో బొమ్మలను సిద్ధం చేశారు, అన్ని మండపాలు చేరుకున్న గణనాథులు, 27వ తేదీ నుండి గణేష్ ని నవరాత్రులు స్టార్ట్ అవుతున్నాయి, నేటి నుండి మండపాలు చేరుకున్న గణనాధులకు భక్తులు పూజలు నిర్వహించనున్నారు









## వినాయకచవితి శుభాకాంక్షలు

### పి యస్ ఆర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

మద్దిపాడు మండలం లోని గ్రామస్తులకు, పెద్దకొత్తపల్లి గ్రామస్తులకు, పి.యస్.ఆర్ అభిమానులకు మండల నాయకులకు, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) మాట్లాడుతూ విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించినందున ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకొంటారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టడంజరిగింది. విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి మనకు ఆనందమయ జీవితం ప్రాప్తిస్తుందన్నారు. మట్టితో చేసిన విఘ్నేశ్వరస్వామిని నవరాత్రులు జిల్లా ప్రజలందరు ఇండ్లలోను సమూహికంగాను నిష్టతో పూజించి, ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుచూ మీకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# లోకేష్ 2025 డీఎస్సీతోనే విద్యారంగానికి పూర్వ వైభవం -యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)
మాచర్ల పట్టణంలో పార్టీ కార్యాలయం నందు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 1984లోనే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన వెంటనే అప్పటివరకు అధికార పార్టీ రాజకీయ నాయకుల రికమండేషన్ తో ఇస్తున్న ప్రభుత్వ టీచరు ఉద్యోగాలను నిలిపివేసి సమాజంలో కులమతాలకు, అధికార రాజకీయ నాయకులకు అతీతంగా అర్హత ఉన్న నిరుద్యోగులకు. డీఎస్సీ మెరిట్ ద్వారా ఉద్యోగాలు నియమించి విద్యారంగానికి నూతన విధానాన్ని నాంది పలికారు నందమూరి తారక రామారావు అని యాగంటి వెల్లడించారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హెూదాలో 13 సార్లు డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో దాదాపు 1,85,000 మందికి ప్రభుత్వ టీచర్స్ నియమకాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని వెల్లడించారు. 2024 ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలో వచ్చిన సంవత్సరంలోపే విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 టీచర్లను నియమించి విద్యారంగానికి పూర్వవైభవం తెచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ది అని యాగంటి వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా రంగంలో చేపట్టిన మార్పులు ఫలితం గా 2025 సంవత్సరంలో పదో తరగతిలో పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడమే అందుకు నిదర్శమని యాగంటి లోకేష్ బాబుని కొనియాడారు. 2019 ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ నియమకాలు చేపడతామని అబద్ధాల మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మెగా డీఎస్సీ నిర్వహించకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి స్కూల్స్,కాలేజీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నాడు-నేడు పేరు తో ప్రభుత్వ విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పార్టీ రంగులు వేసి నిధులు దుర్వినియోగం చేసి విద్యారంగాన్ని పతనం చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని యాగంటి వెల్లడించారు.ఆర్థిక సమస్య వల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్క పిల్లలు చదువు ఆగిపోకూడదని ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి- వందనం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి రూ.13వేలు వారి తల్లి అకౌంట్లో వేయటమే కాకుండా పిల్లలకి స్కూల్ లలో సన్నబియ్యంతో భోజనం పెడుతూ వారికి పుస్తకాలు, బాగ్స్, ఇచ్చి వారిని ప్రోత్సహించి విద్యారంగాన్ని దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భారీగా నిధులు కేటాయించి రాష్ట్రంలో నిరక్షరాస్యత నిర్మూలించడమే ధ్యేయంగా పని చేస్తుంది కూటమి ప్రభుత్వం అని యాగంటి వెల్లడించారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ టీచర్స్ ని వైన్ షాపుల దగ్గర కాపులాగా ఉంచి మరియు స్కూల్లో బాత్రూంలో కడిగించి వారి మనోభావాలు దెబ్బతీయటమే కాకుండా వారిని మానసికంగా హింసించింది వైసీపీ పార్టీ అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1వ తారీకు జీతాలు ఇస్తూ, వారు ఆత్మ అభిమానం, ఆత్మగౌరవంతో జీవించే విధంగా పూర్వ వైభవం తీసుకువచ్చింది కూటమి ప్రభుత్వం అని యాగంటి వెల్లడించారు.

## జిల్లా ప్రజలకు వినాయక చతుర్థి శుభాకాంక్షలు

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)
ప్రకాశం జిల్లా ప్రజలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని అన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక అని, ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు దామచర్ల జనార్దన్ రావు తెలియజేశారు.

## రైతులంతా ఈ పంట నమోదు చేయించుకోవాలి

### ఏవో వెంకటేష్






(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 26)
మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులంతా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వేసిన పంట పొలాలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంట నమోదు వలన రైతులకు మద్దతు ధర, నష్టపరిహారం, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ రాయితీ తదితర పథకాల అమలుకి పంట నమోదు తప్పనిసరి అని రైతులకు తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి పంట నమోదు జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేంద్ర , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు, జగన్నాధపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 26)
మండలంలోని తుమ్మల చెరువు, జగన్నాధపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ పథకాలను రైతులకు తెలియజేశారు. పీఎంఎఫ్‌బీఐ పంటల బీమా పథకం ఆగస్టు 30వ తేదీ వరకు పొడిగించినందున, రైతులు వారు సాగుచేసిన కంది, వరి, సజ్జ,నువ్వులు,మినుము, ప్రత్తి, ఎండుమిరప పైరులకు ప్రీమియం చెల్లింపులు చేసుకోవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పైర్లు అన్ని ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులకు అవసరం అయిన యూరియా, డి.ఏ.పి, 20:20:0:13 ఎరువులు మార్క్‌ఫెడ్ ద్వారా అందిస్తామని తెలిపారు. హార్టికల్చర్ అధికారి రమేష్ ఉద్యనశాఖలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో జేవీవో రమేష్ , ఏఈఓ దేవేంద్ర గౌడ్, వీఏఏ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.




# డీజేఆర్, డి న్యూస్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు పంపిణీ

### స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని డీజేఆర్ ట్రస్ట్, డి న్యూస్ ఆధ్వర్యంలో నగర ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను నగరంలోని రత్న మహల్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, కర్నూల్ రోడ్డు ప్లైఓవర్, గుంటూరు రోడ్ లోని టిడిపి కార్యాలయం వద్ద వీటిని అందజేశారు. డీజేఆర్ ట్రస్ట్, డి న్యూస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్నారని తెలుసుకున్న నగర ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాలకు చేరుకొని వాటిని భక్తి శ్రద్ధలతో అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో దామచర్ల జనార్దన్ రావు డీజే ఆర్ డైరెక్టర్లు అనిషాలక్ష్మీ, తనూజాలక్ష్మీలు పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.






## వరికుటి నరసింహారావు ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 26)
పామూరు పట్టణంలో వరికుటి నరసింహ రావు ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, యస్‌డి అమీర్ బాబు ప్రారంభించారు. వినాయక మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే స్ఫూర్తితో అందరూ భక్తిశ్రద్ధలతోటి గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని నిమజ్జన కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)
రామ్ నగర్ 2వ లైన్ లోని మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయుటకు సరైన వసతి లేదు అని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, నూతన భవనం నందు గ్రౌండ్ ఫ్లోర్ గచ్చు వేసుకోవడానికి తమ సహాయాన్ని అందించాలని, అలాగే విద్యార్థులు సైకిల్ స్టాండ్ నిర్మాణం కు సహాయాన్ని అందించాలని ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎంపిని కలిసిన వారిలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కెవి ప్రసాద్‌రావు, హై స్కూల్ హెడ్మాస్టర్ శర్మ, రాంనగర్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ యలటూరి రవి, టిడిపి 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కాంట్రాక్ట్ నర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)
ఒంగోలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ నర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 148 మంది నర్సులు ఐక్యతతో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు కె. శరత్ బాబు, జనరల్ సెక్రటరీ చ. కృష్ణారెడ్డి, ఏపీజీఎన్‌ఏ రాష్ట్ర అధ్యక్షురాలు ఉదయలక్ష్మి, జనరల్ సెక్రటరీ మంజేష్, కాంట్రాక్ట్ నర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుమన్, జిల్లా అధ్యక్షులు జోయెల్ హనుమంతు , ఇతరులు హాజరయ్యారు.

## బుచేపల్లి వెంకాయమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)
చీమకుర్తి నందు ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆమె నివాసంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు కలిసి శాలువా, బొకేతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.